క్రమశిక్షణ విద్యాభ్యాసంతోనే ఉన్నత శిఖరాలు

విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీదేవి

- **సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి**

కల్వకుర్తి, జనవరి 28 : ఉన్నత విలువలతో కూడిన ఆలోచన అలవర్చుకున్నప్పుడే విద్యాభ్యాసం సాఫీగా సాగుతుందని కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. సేవ్ ఎన్విరాన్మెంట్, పబ్లిక్ స్కూల్స్, యూత్‌ఫర్ సేవా, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా మందిర్‌లో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వ టహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్, జూనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, కావ్య హాజరయ్యారు. మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్న సదస్సును ఉద్దేశించి న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ..క్రమశిక్షణ లేని విద్య అనర్థక మవుతుందని చెప్పారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తే ఉన్నత శిఖరాలను సాధించడం చాలా సులువని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యాభ్యాసం సాగిస్తే పరీక్షల్లో భయం ధరిచేరదన్నారు. ధైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ విద్యార్థులను ఉత్తేజ పనిచే రీతిలో ప్రసంగించారు. కార్యక్రమంలో యూత్‌ఫర్ సేవా సభ్యులు అనిల్ భగవత్, సునిల్, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుచికరమైన భోజనాన్ని అందించాలి

సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ దేవసహాయం

- **అదనపు కలెక్టర్ దేవసహాయం**

నాగర్‌కర్నూల్, జనవరి 28 : విద్యార్థులకు మెనూప్రకారం రుచికర మైన భోజనాన్ని అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ దేవస హాయం ఆదేశించారు. మంగళవారం మండలంలోని నాగనూలు గ్రామంలో కస్తూర్బా పాఠశాలను డీఈవో రమేశ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వఉంచిన సన్న బియ్యం ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కోడిగుడ్లు బాగున్నాయా చెడి పోతున్నాయా అనే విషయాలను ఆరాతీశారు. గుడ్లను నీటిలో ఉంచి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులు రోజు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. నాసిరకమైన సరుకులు, కూరగాయల సరఫరా చేస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం భోజనవసతి, విద్యా బోధన, రోజువారి దినచర్య గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. వారి వెంట గణాంకాధికారి మధుసూదన్ రెడ్డి, కేజీబీవీ పాఠశాలల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్‌పై అవగాహన

రోడ్డుభద్రతా నియమాలను వివరిస్తున్న విద్యార్థులు

కల్వకుర్తి, జనవరి 28 : కల్వకుర్తి పట్టణంలో స్వామి వివేకానంద సేవాబృందం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకంపై వాహనచోదకులకు అవగాహన కలిగించారు. సేవాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 15 మంది స్వచ్ఛంద ట్రాఫిక్ వాలంటీర్లను ఎంపిక చేశారు. వారికి టీషర్ట్‌లు, టోపీలు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్‌నుంచి పాలమూరు చౌరస్తా వరకు రోడ్డు నియమాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో వాహన చోదకులకు రోడ్డుభద్రతా నియమాలు, హెల్మెట్ వాడకం గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ.. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నియమాలు వాహన చోదరుకులకు వివరించడం వల్ల ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. యువత మద్యం, ఇతర మత్తుకు అలవాటై అధికవేగంతో వాహనలు నడిపి ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో దుర్గాప్రసాద్, నర్సింహ, లక్ష్మీనర్సింహా, అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ వ్యవస్థపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

- **ఎస్సై శ్రీనివాసులు**

బిజినేపల్లి, జనవరి 28 : ఆన్ లైన్ వ్యవస్థపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే చెప్పవొద్దన్నారు. ఆన్ లైన్ బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి సైబర్ నేరగాలు ఎక్కువయ్యారని, బ్యాంకునుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి మభ్యపెట్టి వ్యక్తిగత సమాచారంతో ఖాతాలో ఉన్న నగదును దోచుకుంటున్నారన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని పొరపాటున వెల్లడించవద్దన్నారు. ఎవరైనా ఫోన్ చేసి అడిగినా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసులు, ఆంజనేయులు, సయ్యద్‌అలీ, రవినాయక్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికేట్స్ పోయినవి

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా నేహా సల్రిన్ D/o అబ్దుల్ హైమద్, వయస్సు 24 సం॥లు, వృత్తి: స్టూడెంట్, R/o సంజయ్‌నగర్ కాలనీ, నాగర్‌కర్నూల్ టౌన్ నాగర్‌కర్నూల్ మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా, తేది: 15-12-2024, నాగర్ కర్నూల్ నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయు క్రమంలో నా యొక్క ఒరిజినల్ SSC మరియు ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు పోయినాయి. ఎవరికైనా దొరికితే సంప్రదించాల్సిన సెల్ నెంబరు:
9390744352

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మెరుగైన వైద్యసేవలు అందించాలి

కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చంపేట దవాఖానలో రోగిదగ్గర ఉన్న ప్రిస్క్రిప్షన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

అచ్చం పేట టౌన్, జనవరి 28 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం ఆయన అచ్చం పేటలో ప్రభుత్వ జనరల్ దవాఖానను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం దవాఖానలో పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. దవాఖానలో ఉన్న విభాగాలను పరిశీలించి వాటి పని తీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో రక్తపరీక్షలు నిర్వ హిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్‌లు ఎంత మంది పనిచేస్తున్నారని, ఎన్నిగంటలు సేవలు కొనసాగిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతిగది, ఓపీ, ఇన్ పేషేంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఆరా తీశారు. ఎక్స్‌రే గదిని సందర్శించి రోజు ఎన్నిఎక్స్‌రేలు తీస్తున్నారని ఎంత సమయం వరకు సేవలు కొనసాగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్లను భద్రపరుచిన గదిని తనిఖీ చేసి అవసర మైన ఔషదాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్‌లను వినియోగిస్తున్నారా లేదా అని పరిశీలించారు. డయాలిసిస్ విభాగాన్ని పరిశీలించి సంబంధిత సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో నమోదై ఉన్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. బ్లడ్‌బ్యాంక్‌ను సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేశారు. బ్లడ్‌కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్కానింగ్ కోసం స్లాట్‌లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఫార్మసీలో మందుల నిల్వ గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబర్‌లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న, సౌకర్యాలు, ఇంకా సమకూర్చాల్సిన సదుపాయాలు వివిధరకాల అంశాలను చర్చించారు. దవాఖానకు కావల్సిన వైద్యపరికరాలు ఇంకా ఏమైన అవసరాలు ఉంటే తనకు తెలియ జేయాలని వాటిని త్వరితగతిన సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభు పాల్గొన్నారు.

పథకాల అమలులో అధికారులే కీలకం కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 28 : అర్హులైన రైతులకు రైతు భరోసా తోపాటు సంక్షేమ పథకాలను అందించడంలో అధికారులే కీలకమని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత ముఖ్యమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసీల్దార్లు, మండల వ్యవసాయాధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి అనుకూలమైన భూములను మాత్రమే గుర్తించి, అర్హతగల రైతులకు పథకాలు అందేలా నిర్ధారించడంలో అధికారుల బృందాలు సమన్వయం చేసి పనిచేయాలని సూచించారు. నూతన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేం దుకు ప్రతి గ్రామంలో సర్వేలు చేపట్టాలని, ప్రజాపాలనలో అందిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతిగ్రామంలో హౌస్‌హోల్డ్ డేటాను ఖచ్చితంగా సేకరించడం ద్వారా అర్హులైన కుటుంబాలను గుర్తించాలని సూచించారు. ప్రజాపాలనలో అందిన అన్ని దరఖాస్తులను సమీక్షించి నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన వారికి రేషన్‌కార్డులను మంజూరు చేయడం అత్యంత ముఖ్యమన్నారు. ఆధార్, కుటుంబ సమాచారం, ఆదాయ వివరాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లను సరి చూడడం ద్వారా పారదర్శకతను నిర్ధారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంగా రోడ్డు భద్రతా అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీటి నివారణకోసం రోడ్డు భద్రతను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయాధికారి చంద్రశేఖర్, అచ్చం పేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, ఆర్డీవోలు, ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమగ్రకుటుంబ రెమ్యునరేషన్ అందించాలి

వంగూరులో ఎంపీడీవో విజయభాస్కర్‌కు వినతిని ఉపాధ్యాయులు

వంగూరు, జనవరి 28 : గతేడాది నవంబర్‌లో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో నెల రోజుల పాటు సమగ్రకుటుంబ సర్వే చేయించుకున్న ప్రభుత్వం ఇంతవరకు వారికి రెమ్యునరేషన్ ఇవ్వలేదని వెంటనే అందించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జంగయ్య కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబసర్వేలో పనిచేసిన ఉపాధ్యాయులు వెంటనే రెమ్యునరేషన్ అందించాలని కోరుతూ మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో విజయభాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు, మరలా సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వారు తమ జీవితాలను వదులుకుని ఇళ్లిల్లు తిరిగి సర్వే చేపట్టారన్నారు. కొన్ని జిల్లాలో ఇచ్చినప్పటికీ మన జిల్లాలో ఇవ్వలేదని ఇప్పటికైనా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు చిన్నయ్య, జిల్లా నేతలు కిషన్, తిరుమలేశ్, రాజేశ్‌తో పాటు మండలనేతలు మల్లేశ్, హరికృష్ణ, శివకుమార్, మహేందర్‌లు పాల్గొన్నారు.

యూపీఎస్ విధానంతో ఉపాధ్యాయులకు తీవ్రనష్టం

అచ్చంపేటలో యూపీఎస్ ప్రతులను దహనం చేస్తున్న సంఘంసభ్యులు

అచ్చంపేట టౌన్, జనవరి 28 : టీఎస్‌యూపీఎస్‌యూ రాష్ట్రశాఖ పిలుపుమేరకు అచ్చం పేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో యూపీఎస్ ప్రతులను దహనం చేసి సంఘం సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పాత్లావత్‌గోపాల్ మాట్లాడుతూ.. జనవరి 24న నోటిఫై చేయబడి ఏప్రిల్1 నుంచి అమలుకానున్న యూపీఎస్ యూనిఫైడ్ పెన్షన్ స్కీం ఇప్పటికే అమల్లో ఉన్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు ఎటువంటి లాభాలు చేకూర్చే విధంగా లేవన్నారు. కార్యక్రమం లో అచ్చంపేట డివిజన్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భాస్కర్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజు, సురేశ్, జానకమ్మ, రేణుక, శాంతి, మాధవి, కవిత పాల్గొన్నారు.

యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన

ఊర్కొండ, జనవరి 28 : యూపీఎస్ స్కీమ్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. మండలంలోని మాధారం గ్రామంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం జీవోను ప్రతులను నిప్పంటించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినర్సిం హరావు పాల్గొని వారు మాట్లాడుతూ.. 20 ఏండ్లనుంచి యూపీఎస్‌తో పోరాడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యూపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడే ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కావున ఓపీఎస్‌ను మాత్రమే అమలుచేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎం శ్రీరాములు, వెంకటయ్యగౌడ్, క్రిష్ణ, మహేశ్, ప్రదీప్, శ్రీను, రమేశ్, సరళ, సునిత మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండలో ప్రతులను నిప్పుపెడుతున్న ఉపాధ్యాయులు

యూపీఎస్ రద్దు చేయాలి

చారకొండ, జనవరి 28 : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1నుంచి అమలు చేసే యూపీఎస్ విధానానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని, వెంటనే ఉపసంహరిం చకోవాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు యూపీఎస్ విధానానికి వ్యతిరేకంగా జీవోపత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు కమలాకర్‌రావు, జంగునాయక్, సత్యనారాయణ, ఆంజనేయులు, నిర్మల, భూపాల్‌రెడ్డి, బాలోజీనాయక్, గీత, ఉమాదేవి, విద్యావతి, కవిత, స్వప్న, రాజ్యలక్ష్మి, డాక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదు

- **డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్**

సమావేశంలో మాట్లాడుతన్న డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్

అమ్రాబాద్, జనవరి 28 : విధుల పట్ల ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం వహించరాదని డిప్యూటీసీఈవో గోపాల్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు కాకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రలోభాలకు లొంగకుండా అవి నీతికి పాల్పడకుండా నేరుగా లబ్ధిదారులను కలిసి మాట్లాడాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎలక్షన్లకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. గ్రామ కార్యదర్శులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేవిధంగా చూసు కోవాలని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెల్గొండలో బీసీ కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, జనవరి 28 : మండలంలోని వెల్గొండ గ్రామంలో మంగళవారం జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో బీసీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేమనసాగర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా చందు, ఉపాధ్యక్షులుగా మల్లేశ్, భూపేష్, శ్రీను, జంగయ్య, కార్యదర్శులుగా మహ్మద్‌గౌస్, బాల్‌నాగయ్య, తిరుపతయ్య, రాజు, రాము, గౌరవ సలహాదారులుగా చంద్రమౌళి, నగేశ్, మల్లేశ్, తిరుపతయ్యగౌడ్, మహేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా భరత్‌గౌడ్, రాములును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, అల్లోజీ, సత్యశిలాసాగర్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

గద్దర్ విమర్శలు మానుకోవాలి

పెద్దకొత్తపల్లి, జనవరి 28 : ప్రజా యుద్ధ నౌక, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్‌పై విమర్శలు మానుకోవాలని కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్‌కు దళిత సంఘం నాయకులు అజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాఉద్యమకారుడు గద్దర్‌పై బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను వెనకు తీసు కోహాలని డిమాండ్ చేశారు. గద్దర్ అవమానించడం అంటే దళిత జాతిని అవమానించినట్లు అని వారు పేర్కొన్నారు. బీజేపీ దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. సమావేశంలో దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

కల్వకుర్తి రూరల్, జనవరి 28 : టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి తమ వంతు కృషి ఎల్ల పుడు అందిస్తామని పీసీబీ సభ్యుడు ఉమ్మడి పాలమూరు బీసీ ఉద్యోగుల సంక్షేమసంఘం గౌరవాధ్యక్షుడు ఠాగూర్ బాలాజీ సింగ్ కల్వకుర్తి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు సంజీవ్‌యాదవ్‌లు అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరుకాగా వారిని ఆర్టీసీ ఉద్యోగులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి నిరంజన్ కల్వకుర్తి సంఘం అధ్యక్షుడు భానుప్రకాశ్, ప్రధానకార్యదర్శి సదానందం ఉన్నారు.

1104 యూనియన్‌పై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

చారకొండ, జనవరి 28 : విద్యుత్ శాఖలో 327యూనియన్ ఉనికి కోసం 1104 యూనియన్ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించమని 1104 యూనియన్ డివిజన్ కోశాధికారి నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న 1104 యూనియన్‌పై అవాస్తవాలు మానుకోవాలన్నారు. రానున్న రోజుల్లో కార్మికులే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఆరీఫ్, కస్సానాయక్, వెంకటేశ్, అయూబ్‌ఖాన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

భర్తపై ఫిర్యాదు.. కేసు నమోదు

బల్మూరు, జనవరి 28 : భర్త చిత్రహింసలకు తాళలేక భార్య పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండల ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన రేణుక తెల్కపల్లి మండలానికి చెందిన రమేశ్‌కు గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేశారు. ఇద్దరు కలిసి పాలిశెట్టిపల్లిలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసై చిత్రహింసలకు గురిచేస్తున్నాడని, అదనపు కట్నం కావాలని వేధిస్తున్నాడని ఎస్సై సూచించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వ్యవసాయ పరికరాలు పంపిణీ

అచ్చం పేట రూరల్, జనవరి 28 : ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని 28గ్రామాల్లో దాదాపు 1500 మందికి వ్యవసాయ పరికరాలు పార, గడ్డపార, ప్లాసిక్‌డబ్బా, కలుపుతీసే పారకాడాలను పంపిణీ చేసినట్లు డీవో లింగస్వామి తెలిపారు. మంగళవారం సింగారం, ఎద్దుమిట్టతండా, మన్నెవారిపల్లి గ్రామాల్లో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఎఫ్ లింగేశ్వర్, కృష్ణగంగా, చరణ్ పాల్గొన్నారు.

కార్మికులను తరలించాలి

కొల్లాపూర్ రూరల్, జనవరి 28 : కృష్ణానదిలో చేపలపట్టే కోసం వివిధ రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దినకర అనే గుత్తేదారుడు రోజు వారి కూలీలను మభ్యపెట్టి మల్లేశ్వరం గ్రామంలోని కృష్ణానదిలో చేపలపట్టే కోసం వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం ఆర్డీవో బన్సీలాల్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ నిమిత్తం మంగళవారం నాడు ఆర్డీవో ఎదుట కార్మికులను, గుత్తేదారుడిని పోలీసులు హాజరుపర్చారు. ఆర్డీఓ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కార్మికులకు రెండు నెలల కనీస వేతనం రూ.లక్షా42వేలు చెల్లించాలన్నారు. గుత్తేదారుడు దినకర్‌పై కేసునమోదు చేసి కార్మికులను వారి సొంత ప్రాంతాలకు తరలించారని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పెంట్ల వెల్లి తాసీల్దార్ జయంతి, ఎన్ఏఎస్‌సీ అడ్వజర్ విజయరాజు, ఆర్ఐ పోలీసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దాడి జరిగిన వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చం పేట టౌన్, జనవరి 28 : సోమవారం అచ్చం పేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన దాడి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డులో చైర్మన్ భర్త మల్లేశ్, మార్కెట్‌కార్యదర్శి, ఇతర డైరెక్టర్లపై జరిగిన దాడిపై పూర్తి వివరాలు బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రేడర్స్‌తో మార్కెట్ కార్యాలయంలో సమావేశమై నిన్న జరిగిన దాడిపై పూర్తి వివరాలు చర్చించారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి..

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న రవీందర్

కల్వకుర్తి రూరల్, జనవరి 28 : విద్యార్థులు పరీక్షల సమయంలో చక్కటి ప్రణాళికలు రూపొందించుకుని వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలని కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్య, వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి మందిర్‌లో సేవ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ పబ్లిక్ స్కూల్స్, యూత్ ఫర్‌సేవా జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. కార